# 02 September 2018 Telugu Current Affairs

## కొత్త సీజేఐగా జస్టిస్ రంజన్ గొగోయ్

భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ రంజన్ గొగోయ్ నియమితులు కానున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ దీపక్ మిశ్రా పదవీకాలం అక్టోబర్ 2న ముగియనున్న నేపథ్యంలో జస్టిస్ గొగోయ్ పేరును ఆయన ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో సాధారణంగా పదవీకాలం ముగిసేందుకు నెల రోజుల ముందుగా సీజేఐ తర్వాత అత్యంత సీనియర్ అయిన న్యాయమూర్తి పేరును తదుపరి సీజేఐగా ప్రతిపాదించడం అనేది ఆనవాయితీ. ఈ నేపథ్యంలో తదుపరి సీజేఐ పేరును సిఫార్సు చేయాలని కేంద్ర న్యాయ శాఖ సీజేఐ జస్టిస్ దీపక్ మిశ్రాకు లేఖ రాయగా ఆయన గొగోయ్ పేరును సిఫార్సు చేశారు. ఈ సిఫార్సు త్వరలోనే కేంద్ర న్యాయశాఖకు చేరనుంది. సీజేఐ ప్రతిపాదనలను న్యాయశాఖ ప్రధాని ముందు ఉంచితే, కొత్త సీజేఐ నియామకంపై ప్రధాని రాష్ట్రపతికి సలహా ఇస్తారు. అన్నీ ఆమోదం పొందితే అక్టోబర్ 3న జస్టిస్ రంజన్ గొగోయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారు. ఆయన 2019 నవంబర్ దాకా పదవిలో ఉంటారు.

సుప్రీంకోర్టు నిర్వహణతో పాటు కేసుల కేటాయింపులో సీజేఐ వ్యవహారశైలిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రిటైర్డ్ జస్టిస్ జె.చలమేశ్వర్, జస్టిస్ ఎంబీ లోకూర్, జస్టిస్ కురియన్ జోసెఫ్‌లతో కలసి జస్టిస్ గొగోయ్ 2018 జనవరిలో మీడియా సమావేశం నిర్వహించారు. దీంతో జస్టిస్ గొగోయ్ పేరును సీజేఐ మిశ్రా ప్రతిపాదించకపోవచ్చనే ఊహాగానాలు వెలువడ్డాయి.

జస్టిస్ రంజన్ గొగోయ్ 1954 నవంబర్ 18న అస్సాంలో జన్మించారు. 1978లో బార్ అసోసియేషన్‌లో పేరు నమోదు చేయించుకున్న గొగోయ్ గువాహటి హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. 2001 ఫిబ్రవరి 28న గువాహటి హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2010 సెప్టెంబర్‌లో పంజాబ్–హరియాణా హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2011 ఫిబ్రవరిలో అదే హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా నియమితులై 2012, ఏప్రిల్ 23న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

అస్సాంలో ఇటీవల ప్రకటించిన జాతీయ పౌర రిజిస్టర్ (National Register of Citizens)ను గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారిస్తోంది. మద్రాస్ హైకోర్టు వివాదాస్పద మాజీ న్యాయమూర్తి జస్టిస్ కర్ణన్‌పై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసును జస్టిస్ చలమేశ్వర్‌తో కలసి గొగోయ్ విచారించారు.

Vyoma.net

2016లో సౌమ్య అనే యువతి రేప్, హత్య కేసులో దోషికి ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షను జస్టిస్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం యావజ్జీవంగా మారుస్తూ ఇచ్చిన తీర్పుపై అన్నివర్గాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది.

**టిట్ బిట్స్:**

**ఏమిటి** : తదుపరి సీజేఐ నియామకానికి పేరు సిఫార్సు

**ఎవరు** : జస్టిస్ రంజన్ గొగోయ్

**ఎప్పుడు:** సెప్టెంబర్ 1

**ఎక్కడ** : సుప్రీంకోర్టు

**ఎందుకు** : తదుపరి సీజేఐ నియామకానికి సీనియర్ న్యాయమూర్తి పేరు సిఫార్సులో భాగంగా

**'మిస్ దివా యూనివర్స్'గా నేహల్ చూడాసమా**

ముంబైలో ఆగస్టు 31న జరిగిన 'మిస్ దివా యూనివర్స్ 2018' పోటీల్లో 22 ఏళ్ల నేహల్ చుడాసమా విజేతగా నిలిచింది. దీంతో 2018 డిసెంబర్‌లో జరిగే మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున ఆమె పోటీపడనుంది. ''నా చిరకాల స్వప్నం నిజం కావడాన్ని నమ్మేందుకు నాకు కొంత సమయం పట్టింది. భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించడమే కాకుండా..మిస్ యూనివర్స్ టైటిల్ గెలవడం నా కల. ఎన్నో ఏళ్లుగా ఈ రోజ కోసమే కష్టపడ్డా'' అని నేహల్ తెలిపారు. మిస్ దివా 2018 రన్నరప్‌గా రోష్నీ షెరన్ మరియు 'మిస్ దివా సుప్రానేషనల్'గా అదితి హుండియ నిలిచారు. ఈ పోటీలకు మిస్ యూనివర్స్ 2017 విజేత డెమి పీటర్స్, బాలీవుడ్ నటులు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్, శిల్పా శెట్టి, నేహా ధూపియా, లారా దత్తా తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

**టిట్ బిట్స్:**

**ఏమిటి** : మిస్ దివా యూనివర్స్ 2018 పోటీలు

**ఎవరు** : నేహల్ చుడాసమా

**ఎప్పుడు:** సెప్టెంబర్ 1

**ఎక్కడ** : ముంబై

Vyoma.net

**ఖతార్ సరిహద్దులో కాలువ తవ్వనున్న సౌదీ అరేబియా**

ద్వీపకల్పంగా ఉన్న ఖతార్‌ను దీవిగా మార్చేందుకు ఆ దేశ సరిహద్దులో 60 కి.మీ పొడవు, 200 మీటర్ల వెడల్పుతో ఓ కాలువను తవ్వాలని సౌదీ అరేబియా యోచిస్తోంది. కాలువలో కొంత భాగాన్ని సైనిక స్థావరం, అణు వ్యర్థాల శుద్ధి ప్లాంట్‌కు కేటాయించాలని నిర్ణయించింది. ''ఇది ఈ ప్రాంత భౌగోళిక స్వరూపాన్ని మార్చేస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉందని'' యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌కు సీనియర్ సలహాదారుగా ఉన్న సౌద్ అల్ ఖహతానీ వెల్లడించారు. దీంతో ఇప్పటికే దౌత్య సంబంధాలు దెబ్బతిన్న సౌదీ అరేబియా, ఖతార్‌ల మధ్య వివాదం ముదిరింది. సల్వా ఐలాండ్ ప్రాజెక్టు పేరుతో 75 కోట్ల డాలర్లతో చేపట్టనున్న ఈ కాలువ పూర్తయితే సౌదీ ప్రధాన భూభాగం నుంచి ద్వీపకల్పంగా ఉన్న ఖతార్ పూర్తిగా వేరుపడి దీవిగా మారుతుంది.

ఉగ్రవాదానికి మద్దతిస్తూ ఇరాన్‌కు సన్నిహితంగా మెలుగుతోందని ఆరోపిస్తూ సౌదీ, యూఏఈ, బహ్రెయిన్, ఈజిప్టు దేశాలు 2017 ఏప్రిల్‌లో ఖతార్‌తో దౌత్య సంబంధాలు తెంచుకున్నాయి. ఆ తరువాత ఖతార్‌కు ఉన్న ఏకైక భూ సరిహద్దును మూసేశారు. ఆ దేశ విమానాలు తమ గగనతలాన్ని వినియోగించుకోకుండా పొరుగుదేశాలు నిషేధం విధించాయి. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో అమెరికా, కువైట్‌ల మధ్యవర్తిత్వం కూడా విఫలమైంది.

**టిట్ బిట్స్:**

**ఏమిటి** : 60 కి.మీ. పొడవున కాలువ తవ్వనున్న దేశం

**ఎవరు** : సౌదీ అరేబియా

**ఎప్పుడు**: సెప్టెంబర్ 1

**ఎక్కడ** : ఖతార్-సౌదీ అరేబియా సరిహద్దులో

**ఎందుకు** : ఖతార్‌ను దీవిగా మార్చి దౌత్యపరంగా దెబ్బతీయడానికి

**జైన సాధువు తరుణ్ సాగర్ కన్నుమూత**

ప్రముఖ జైన సాధువు తరుణ్ సాగర్(51) కామెర్లు, ఇతర అనారోగ్య సమస్యల కారణంగా సెప్టెంబర్ 1న ఢిల్లీలో కన్నుమూశారు. సల్లేఖన వ్రతం (ఆహారం ముట్టుకోకుండా ఉండడం) స్వీకరించి ఆయన ప్రాణత్యాగం చేశారని సమాచారం.

Vyoma.net

తరుణ్ సాగర్ 1967 జూన్ 26న మధ్యప్రదేశ్‌లోని దమోహ్ జిల్లాలో జన్మించారు. ఆయన అసలు పేరు పవన్ కుమార్ జైన్. 13వ ఏటే సన్యాసం స్వీకరించిన తరుణ్ 'కడ్వే ప్రవచన్' పేరిట ఇచ్చే ప్రసంగాలు బాగా ప్రాచుర్యం పొందాయి. రేపిస్ట్ బాబాలను ఒసామా బిన్ లాడెన్‌తో పోల్చడం, ఆడ పిల్లల సంఖ్య తగ్గిపోతుండటం, పాకిస్థాన్ వ్యవహార శైలి, రాజకీయ నాయకుల గురించి వ్యాఖ్యలు, హర్యానా అసెంబ్లీలో ప్రసంగించడానికి ఆహ్వానం రావడం వంటి వాటి వల్ల తరుణ్ వార్తల్లో నిలిచారు.

**టిట్ బిట్స్:**

**ఏమిటి** : ప్రముఖ జైన సాధువు కన్నుమూత

**ఎవరు** : తరుణ్ సాగర్

**ఎప్పుడు:** సెప్టెంబర్ 1

**ఎక్కడ** : ఢిల్లీ

**ఎందుకు** : కామెర్లు, ఇతర అనారోగ్య సమస్యల కారణంగా

**క్రయోజనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్ విజయవంతం**

ఇస్రో 2018 డిసెంబర్‌లో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ప్రయోగించబోయే జీఎస్ఎల్‌వీ ఎఫ్–11 క్రయోజనిక్ ఇంజిన్‌కు నిర్వహించిన 'యాక్సెప్ట్ హాట్ టెస్ట్' విజయవంతమైంది. ఆగస్టు 27న తమిళనాడులోని తిరునల్వేలి జిల్లా మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కేంద్రంలో చేపట్టిన 'హాట్ టెస్ట్' సక్సెస్ అయిందని ఇస్రో సెప్టెంబర్ 1న ప్రకటించింది. ఈ ఇంజిన్‌ను సుమారు 200 సెకన్లపాటు మండించి పరీక్షించారు. జీఎస్ఎల్‌వీ రాకెట్‌కు సంబంధించి కీలకమైన క్రయోజనిక్ దశ అత్యంత సంక్లిష్ట పరిజ్ఞానంతో కూడుకున్నది కావడంతో ఈ దశలో ఎప్పటికప్పుడు నూతనంగా పలు పరీక్షలు చేపట్టనున్నట్లు ఇస్రో తెలిపింది.

**టిట్ బిట్స్:**

**ఏమిటి** : క్రయోజనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్ విజయవంతం

**ఎవరు** : ఇస్రో

**ఎప్పుడు:** ఆగస్టు 27

**ఎక్కడ** : ఇస్రో ప్రొపల్షన్ సెంటర్, మహేంద్రగిరి, తిరునల్వేలి, తమిళనాడు

vyoma.net

**ఎందుకు** : జీఎస్ఎల్వీ ఎఫ్–11 రాకెట్ ప్రయోగంలో భాగంగా

**రామగుండం ఎన్టీపీసీ కి ఎనర్జీ మేనేజ్‌మెంట్ అవార్డు**

రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టుకు ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అవార్డు 2018 దక్కింది. విద్యుత్ ఉత్పత్తిలో అద్భుతమైన శక్తి సమర్థవంతమైన యూనిట్‌గా గుర్తింపు పొందడంతో ఈ అవార్డు దక్కింది. ఆగస్టు 30 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో జరిగిన 19వ జాతీయ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సదస్సులో సెప్టెంబర్ 1న ఎన్టీపీసీ అధికారులు అవార్డును అందుకున్నారు.

**టిట్‌బిట్స్:**

**ఏమిటి** : ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అవార్డు 2018

**ఎవరు** : ఎన్టీపీసీ, రామగుండం

**ఎప్పుడు:** సెప్టెంబర్ 1

**ఎక్కడ** : జాతీయ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సదస్సు, హైదరాబాద్

**ఎందుకు** : అద్భుతమైన శక్తి సమర్థవంతమైన యూనిట్‌గా గుర్తింపు పొందినందుకు

**మెదడుపైనా కాలుష్యం ప్రభావం.. తాజా అధ్యయనంలో వెల్లడి**

ఇప్పటివరకు ఊపిరితిత్తులు, గుండెపై మాత్రమే కాలుష్య ప్రభావం ఉంటుందని తేలగా.. దాని ప్రభావం మెదడుపై కూడా ఉంటుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కాలుష్య ప్రభావం వివిధ వయసుల స్త్రీ, పురుషులపై ఏ స్థాయిలో ఉంటుందన్న దానిపై అమెరికాలోని యేల్ స్కూల్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్, చైనాలోని పెకింగ్ విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో జరిగిన అధ్యయనంలో ఈ విషయాలు వెలుగు చూశాయి. దీని ప్రభావం అత్యధిక స్థాయిలో ఒక విద్యాసంవత్సరం కోల్పోవడంతో సమానమని శాస్త్రవేత్తలు తెలిపారు. మేధస్సుపై పడిన ఈ కాలుష్య దుష్ప్రభావం క్రమంగా పెరిగితే ప్రతిభ తగ్గడంతో పాటు అల్జీమర్స్, ఇతర రకాల డిమెన్షియా రావొచ్చని నిపుణులు విశ్లేషించారు.

2010–14 మధ్య 'చైనా ఫ్యామిలీ ప్యానెల్ స్టడీస్' భాష, గణితం సబ్జెక్టుల్లో నిర్వహించిన పరీక్షల్లో ఆ

vyoma.net

దేశంలోని 20 వేల మంది విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను విశ్లేషించారు. 32 వేల మంది చైనీయులపై స్వల్ప, దీర్ఘకాలంలో పడిన వాయుకాలుష్య ప్రభావాన్ని పరిశీలించారు. ఈ అధ్యయన వివరాలను ప్రతిష్టాత్మక ప్రొసీడింగ్స్ ఆఫ్ ద నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జర్నల్ ప్రచురించింది.

**అధ్యయనం ముఖ్యాంశాలు**

- వాయుకాలుష్యం ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఏటా సంభవిస్తున్న ప్రిమెచ్యూర్ డెత్స్ 42 లక్షలు
- భారత్‌లో 2015లో సంభవించిన కాలుష్యకారక మరణాలు 25 లక్షలు
- ప్రపంచవ్యాప్తంగా 95 శాతం మంది ప్రజలు కలుషిత వాయువును పీలుస్తున్నారు.
- అధిక మోతాదులో కాలుష్యం కారణంగా విద్యార్థుల్లో గణితం, భాషా సబ్జెక్టుల్లో ప్రతిభ తగ్గింది.
- సగటున ఓ వ్యక్తి ఏడాది చదువు నష్టపోయినంత స్థాయిలో ఈ ప్రభావం పడుతోంది.
- వయసు పైబడిన (64 ఏళ్ల కంటే ఎక్కువగా ఉన్న) వారిపై వాయుకాలుష్యం ప్రభావం మరింత తీవ్రంగా పడుతోంది.
- కాలుష్య ప్రభావం కారణంగా పెద్దవారు మాటల కోసం, చిన్న లెక్కలు పూర్తి చేయడానికి తడుముకోవడాన్ని ప్రస్తావించారు.
- మగవారిపై ముఖ్యంగా తక్కువ చదువుకున్న వారిపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది
- బిజీరోడ్లకు సమీపంగా నివసించే వారిలో మతిమరుపు పెరుగుతోంది.
- కాలుష్య ప్రభావం ఎక్కువున్న రోజుల్లో ఏదైనా ముఖ్యమైన ప్రవేశపరీక్షకు హాజరైన విద్యార్థి సరైన ఫలితాలు సాధించలేకపోయారు.
- కాలుష్యం వల్ల మహిళలకంటే పురుషులకే ఎక్కువ నష్టం వాటిల్లుతోంది.

**టిట్ బిట్స్:**

**ఏమిటి** : మెదడుపైనా కాలుష్యం ప్రభావం

**ఎవరు** : యేల్ స్కూల్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్ మరియు పెకింగ్ విశ్వవిద్యాలయాలు

**ఎప్పుడు:** సెప్టెంబర్ 1

**ఎక్కడ** : చైనాలో

**ఎందుకు** : వివిధ వయసుల స్త్రీ, పురుషులపై కాలుష్య ప్రభావంపై అధ్యయనంలో భాగంగా

vyoma.net

## వికారాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఉపాధి అవార్డు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఈజీఎస్)లో అత్యుత్తమ సేవలకు గాను తెలంగాణ నుంచి వికారాబాద్, కామారెడ్డి జిల్లాలు జాతీయ అవార్డుకు ఎంపికయ్యాయి. వివిధ కేటగిరీల్లో దేశవ్యాప్తంగా కేంద్రం 18 జిల్లాలను ఎంపిక చేయగా, ఉపాధి హామీ పనులు సమర్థంగా నిర్వహించడం, ఎక్కువ మంది కూలీలకు పని కల్పించడం వంటి అంశాల్లో అవార్డు ఈ జిల్లాలకు లభించింది. సెప్టెంబర్ 11న ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ చేతుల మీదుగా కలెక్టర్లు ఈ అవార్డు అందుకోనున్నారు.

ఉపాధి హామీ పథకంలో ఉత్తమ సేవల అవార్డులకు ఆయా జిల్లాల నుంచి జాబితా పంపాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించగా.. వికారాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, జనగాం, నిర్మల్ జిల్లాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ జిల్లాల కలెక్టర్లు పథకం ద్వారా చెపట్టిన పనులు, లబ్ధిదారుల ప్రగతిపై 2018 మేలో ప్రజెంటేషన్ ఇచ్చారు.

**టిట్ బిట్స్:**

**ఏమిటి** : జాతీయ ఉపాధి అవార్డు 2018

**ఎవరు** : వికారాబాద్, కామారెడ్డి జిల్లాలకు

**ఎప్పుడు:** సెప్టెంబర్ 1

**ఎందుకు** : ఉపాధి హామీ పనులు సమర్థంగా నిర్వహించి ఎక్కువ మంది కూలీలకు పని కల్పించినందుకు

## జాతీయ పోషకాహార మాసంగా సెప్టెంబర్

పోషకాహార సమస్య వల్ల ఆర్థిక వ్యవస్థ, మానవాభివృద్ధికి వాటిల్లుతున్న నష్టాన్ని నివారించేందుకు జాతీయ పోషకాహార సంస్థ కార్యాచరణను ప్రారంభించింది. పోషకాహార ప్రాధాన్యాన్ని వివరించడానికి సెప్టెంబర్ నెలను జాతీయ పోషకాహార మాసంగా ప్రకటించింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా 11 కోట్ల మందికి పోషకాహార సందేశం చేరవేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**కార్యక్రమ లక్ష్యాలు**

- గర్భిణుల్లో ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత నివారణ, పరిశుభ్రత, పిల్లల పెరుగుదలపై పర్యవేక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించడం

- బాలికలకు తగిన పోషకాహారం అందచేయడం, విద్య, తగిన వయసులో పెళ్లి వంటి వాటిపై ప్రచారం నిర్వహించడం

- మేళాలు, వంటకాలు, పోషణ వాక్స్ వంటి వాటి ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించడం

- ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సహా పలు కేంద్ర ప్రభుత్వ శాఖలు పాల్గొంటాయి.

**జాతీయ పోషకాహార మిషన్**

గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఉద్దేశించిన సమీకృత శిశు అభివృద్ధి పథకం (Integrated Child Develpment Scheme) ను 1975 నుంచి అమలు చేస్తున్నారు. దీనిని 2005లో తీసుకొచ్చిన నేషనల్ హెల్త్ మిషన్‌లో విలీనం చేశారు. 2022 నాటికి దేశంలో పోషకాహార సమస్యను అధిగమించాలనే లక్ష్యంతో ఎన్‌డీఏ ప్రభుత్వం రూ.9046.17 కోట్లతో జాతీయ పోషకాహార మిషన్‌ను అమల్లోకి తెచ్చింది.

**మిషన్ లక్ష్యాలు**

- దేశంలో ఐదేళ్లలోపు పిల్లల్లో ఎదుగుదల లోపించిన వారు 38.4 శాతం ఉన్నారు. 2022 నాటకి దీనిని 25 శాతానికి తగ్గించడం.

- ఏటా స్త్రీల్లో పోషకాహార లోపాన్ని 2 శాతం, కిశోర బాలికల్లో రక్తహీనతను 3 శాతం, బరువు తక్కువ జననాలను 2 శాతం తగ్గించాలనేది మిషన్ లక్ష్యం.

- 2017-18, 2019-20 మధ్య 10 కోట్ల మంది ప్రజలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**టిట్ బిట్స్:**

**ఏమిటి** : జాతీయ పోషకాహార మాసంగా సెప్టెంబర్

**ఎవరు** : కేంద్ర పోషకాహార సంస్థ

**ఎప్పుడు:** సెప్టెంబర్ 1

**ఎక్కడ** : దేశవ్యాప్తంగా

**ఎందుకు** : దేశవ్యాప్తంగా పోషకాహార ప్రాధాన్యతను ప్రచారం చేసేందుకు

vyoma.net

**కేంద్ర మాజీ మంత్రి కమాలుద్దీన్ కన్నుమూత**

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కమాలుద్దీన్ అహ్మద్ (90) సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో కన్నుమూశారు. జనగామ జిల్లాలోని సలాఖ్‌పూర్ గ్రామానికి చెందిన కమాలుద్దీన్ ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేశారు. హన్మకొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి మూడుసార్లు, వరంగల్ నియోజకవర్గం నుంచి ఒకసారి ఎంపీగా గెలుపొందారు. 1962లో చేర్యాల, 1967లో జనగామ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. 1970లో ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా, 1994లో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించిన కమాలుద్దీన్ భారత్‌లో సౌదీఅరేబియా రాయబారిగాను వ్యవహరించారు.

**టెట్ బిట్స్:**

**ఏమిటి** : కేంద్ర మాజీ మంత్రి కన్నుమూత

**ఎవరు** : కమాలుద్దీన్ అహ్మద్

**ఎప్పుడు**: సెప్టెంబర్ 1

**ఎక్కడ** :హైదరాబాద్

**సెప్టెంబర్ 5న మహిళా జడ్జిల ధర్మాసనం ప్రారంభం**

పూర్తిగా మహిళా న్యాయమూర్తులే ఉండే సుప్రీంకోర్టు ధర్మాసనం సెప్టెంబర్ 5న కొలువు దీరనుంది. దీంతో సుప్రీంకోర్టు చరిత్రలో మహిళలు మాత్రమే ఉండే రెండో ధర్మాసనంగా ఇది నిలవనుంది. ఈ ధర్మాసనంలో జస్టిస్ ఆర్ భానుమతి, జస్టిస్ ఇందిరా బెనర్జీ లు ఉన్నారు. 2013లో మొదటిసారిగా జస్టిస్ జ్ఞానసుధ మిశ్రా, జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయిలతో కూడిన ధర్మాసనం ఏర్పాటయింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ముగ్గురు మహిళా న్యాయమూర్తులున్నారు. వారు జస్టిస్ ఆర్ భానుమతి, జస్టిస్ ఇందిరా బెనర్జీ, జస్టిస్ ఇందు మల్హోత్రా.

స్వాతంత్రం వచ్చిన తర్వాత 1950లో సుప్రీంకోర్టు ఏర్పడినప్పటి నుంచి కేవలం ఎనిమిది మంది మహిళలే న్యాయమూర్తులుగా పనిచేశారు. 1989లో జస్టిస్ ఫాతిమా బీవీ బాధ్యతలు చేపట్టగా, 2010లో జస్టిస్ జ్ఞానసుధ మిశ్రా, 2011లో జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్, 2014లో ఆర్ భానుమతి, 2018లో ఇందు మల్హోత్రా, ఇందిరా బెనర్జీలు న్యాయమూర్తులుగా సుప్రీంకోర్టులో అడుగు

vyoma.net

పెట్టారు.

**టిట్ బిట్స్:**

**ఏమిటి :** మహిళా జడ్జిల ధర్మాసనం ప్రారంభం

**ఎవరు :** జస్టిస్ ఆర్ భానుమతి, జస్టిస్ ఇందిరా బెనర్జీ

**ఎప్పుడు:** సెప్టెంబర్ 5

**ఎక్కడ :** సుప్రీంకోర్టు

## నెదర్లాండ్ లో అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్

నెదర్లాండ్స్‌లోని లీడెన్‌లో రెండు రోజుల పాటు జరగనున్న 4వ అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్‌ను కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి శ్రీపాద యసో నాయక్ సెప్టెంబర్ 1న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద అనేది భారత్‌కు పురాతన కాలంలోనే లభించిన వరం అని నాయక్ అన్నారు. నెదర్లాండ్ మరియు దాని పొరుగు ఐరోపా దేశాల్లో ఆయుర్వేద ప్రాముఖ్యాన్ని ప్రచారం చేయడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం. దీనిని నెదర్లాండ్‌కు చెందిన అంతర్జాతీయ మహరిషి ఆయుర్వేద ఫౌండేషన్, భారత్‌కు చెందిన అఖిల భారత ఆయుర్వేద కాంగ్రెస్, ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ ఆయుర్వేదలు నెదర్లాండ్‌లోని బారత రాయబార కార్యాలయ సహాయంతో సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.
భారత్‌లో ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ మరియు హోమియోపతి వంటి సాంప్రదాయ వైద్య విధానాన్ని ఆయుర్వేదంగా పరిగణిస్తారు.

## గత అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్‌లు - జరిగిన ప్రదేశాలు

| | | |
|---|---|---|
| 1 | 11 - 12 ఏప్రిల్, 2015 | నెదర్లాండ్స్ |
| 2 | 1-3, ఏప్రిల్ 2017 | లండన్ |
| 3 | - | - |
| 4 | 1-2, సెప్టెంబర్, 2018 | నెదర్లాండ్స్ |

**టిట్ బిట్స్:**

**ఏమిటి :** 4వ అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్

Vyoma.net

**ఎవరు** : అంతర్జాతీయ మహర్షి ఆయుర్వేద ఫౌండేషన్, అఖిల భారత ఆయుర్వేద కాంగ్రెస్, ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ ఆయుర్వేద

**ఎప్పుడు** : 1-2, సెప్టెంబర్ 2018

**ఎక్కడ** : లీడెన్, నెదర్లాండ్స్

**ఎందుకు** : నెదర్లాండ్ మరియు దాని పొరుగు ఐరోపా దేశాల్లో ఆయుర్వేద ప్రాముఖ్యాన్ని ప్రచారం చేయడం కోసం

Vyoma.net